# ధనమూలమిదం జగత్

_సి. జె. ప్రభాకర్_




కరెంటు పోయింది.

కనకరాజు కలం ఆగిపోయింది.

రసవత్తరమయిన సన్నివేశం మత్తు కలిగిస్తున్నప్పుడు ప్రొజెక్టరు లోని ఫిలిము కట్టయినప్పుడు, స్క్రీను సిల్వర్‌గా మొహం మాడ్చుకున్నప్పుడు ప్రేక్షకుడు అధరోష్ఠాన్ని తిట్టుకుంటాడు.

కనకరాజు కరెంటుని కసురుకోలేదు.

అతని కలం మాత్రం కసితీరా తిట్టుకుంది.

అప్రయత్నంగా అల్మైరా లోకి వెళ్ళిన అతని చేతికి అరంగుళమంత కొవ్వొత్తి తగిలింది.

అగ్గిపెట్టె గలగలల కోసం అయిదు నిమిషాలు అవస్థ పడవలసివచ్చింది.

కొవ్వొత్తి అవతాగా కొడిగట్టిన సిగరెట్టును ముట్టించి, ఒక పఫ్ లాగాడు.

ఈ రూములోని కరెంటు కథ కనకరాజుకు తెలుసు. ఉన్నట్టుండి మాయ మౌతుంది.

తాపీగా ఓపిక చేసుకొని తప్పకుండా వస్తుంది.

కనకరాజు వరండాలోకి వచ్చాడు.

అదీ సంగతి. కరెంటు ఊరికే పోలేదు. వర్షంతో లేచిపోయింది.

వాన రాకడ, కరెంటు పోకడ తన రూములో వాడుక. కనకరాజు నవ్వుకున్నాడు.

చిలిపి చినుకుల చక్కిలిగింతలతో ఉక్కిరి బిక్కిరయ్యే ఫ్యూజు, ఇలా ఫక్కున నవ్వడం కనకరాజు చాలాసార్లు విన్నాడు.

చుట్టూ ఉన్న ఇళ్ళలోని లైట్లు వెలుగుతున్నాయి.

వాళ్ళ ఇళ్ళలో ఉన్న కరెంటుకీ, వానకీ దోస్తీ లేదల్లే ఉంది.

మెరుపు మెరిసింది.

కనకరాజు రూము కెదురుగా ఉన్న కరెంటుపోలుమీద కనెక్షన్ వైర్లు గుసగుసలాడుకున్నాయి.

కనకరాజు గదిలోకి నడిచాడు.

కొవ్వొత్తి వెట్టూరుస్తోంది.

సిగరెట్లు అరిపోయాయి.

వాన పెద్దదయింది.

కరెంటు మాత్రం రాలేదు.

అక్కడికి దగ్గరగా ఉన్న సినిమా హాల్లో మొదటి ఆట వదిలి పెట్టారు. ఆ వేళకి సరిగ్గా, ఓ అర పాకెట్ సిగరెట్ల కోసం కనకరాజు బయటికి రావడం ఆనవాయితీ.

మూలనున్న గొడుగు తీసుకొని బయలుదేరాడు.

* * *

కావడి కుండలతో పోల్చే కలిమి లేములల్లో, మొదటిది వెలితిగా, రెండోది కావలసినంతగా ఉన్న కుటుంబంలోనే పుట్టాడు కనకరాజు.

కొడుకుని చదివిస్తే, సంపాదిస్తాడు, కష్టాలన్నీ తీరుస్తాడు — అనుకున్నాడు కోటంరాజు.

కష్టపడి ఎస్. ఎస్. ఎల్. సి. పాసై, పి. యు. సి. అనిపించి చదువు తీపి కోటింగుతో, నిరుద్యోగపు నిద్రమాత్రల్ని మింగిస్తున్న సోషలిజాల్ని అర్థం చేసుకోవడానికి సరిపడేంత చదివి, బి. ఏ. సగంలో మానేశాడు.

ఉభయభ్రష్టుడయ్యాడని ఊళ్ళో వాళ్ళు అనుకోక మునుపే, నగరంలోని ఓ కార్యాలయంలో ఉద్యోగం సంపాదించాడు.

"కనకరాజూ, నువ్వు లోయరుడివిజను క్లర్కువేనా?" అని ఎవరేనా అంటుంటే, అతని హృదయం కలుక్కుమనదు.

ఎకనమిక్సూ, పాలిటిక్సూ కషాయం చేసి తాగి పట్టం తెచ్చుకున్న చాణక్యులు సైతం అప్పర్ డివిజను గిరికోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతుంటుంటే అతనికి జాలేస్తుంది.

అంతో, ఇంతో ఇంటికి పంపగా అతనికి మిగిలేది — అయిదు ఇరవైలు. దానిలో స్వయంపాకం, ఇంటి అద్దె, ఆ తరవాత అయిదో తేదీ తిరగ్గానే అయిదు రూపాయల కోసం అందర్నీ అడగడం.

కనకరాజు నడుస్తున్నాడు.

అక్కడున్న సినీథియేటరుకు అప్పుడే రెండో ఆట సినిమాకి వస్తున్నారు జనం.

ఆ ఖర్చై రిక్షా సినిమా అందర్నీ, ఆ రోజంతా రిక్షా లాగి సంపాదిస్తున్న జీతం కోసం గుడుంబాగ్లాసు పట్టించిన రాముణ్ణి గాంధీగారి క్లాసు దుమ్ములో పెడుతోంది.

అస్తమానం అంకెలతో కుస్తీ పడి, అప్పుడు జ్వరం వచ్చి, ఇంట్లో పడుకుని ఇంకొద్ది రోజుల్లో వచ్చే అప్పు ఇల్లాలి హెచ్చరింపులు గుర్తు తెచ్చుకుంటున్న పుత్రరావుని అలరిస్తోంది.

ఇంకా దీపాల మాటున దగ్గర రాత్తామన్న వాతావరణంలో కొత్తగా కాపరానికి వచ్చిన దంపతులు, కాలంకన్నా వేగంగా కరెన్సీని కట్టలుగా చేసి, కాళాబజార్‌లో మార్చుకొన్న 'మనీష'లు, కార్లను గారేజిలో ఖాళీగా పెట్టలేక, ఏక్సిడెంట్లని ఖాతరు చెయ్యకుండా, ఏక్సిలేటర్లను కాళ్ల కింద నొక్కుతున్న షావుకారులు, సిలబసు మార్పులు, కూర్పుల మధ్య ఎకడమిక్‌యియర్ల యంత్రాం గంలో నలుగుతున్న స్టూడెంట్లు, తారల అభిమానులు, వారి దుకాణి మాములు అందరితోటీ కిటకిట లాడుతుంది, ఇంకాస్సేపటికి ఆ సినిమా హాలు.

కరెంటు పోయింది. కథ ఎలాగూ ఆగిపోయింది.

కావాలన్నా మూడ్ వచ్చేటట్లు లేదు.

వాన ఆగేటట్లు లేదు.

కాస్తంత చేంజ్ కోసం సినిమాకి వెళదామంటే కరువురోజులు. ఇంకో రెండున్నర గంటలుంటే — అప్పుడే అయిదో తారీఖు వస్తుంది; అరువు కౌంటర్లేమన్నా ఉంటే తెరవ మంటుంది.

వర్షంలో, మలివెచ్చని అనుభూతికి మస్తున్నారు వాళ్లందరూ.

కనకరాజు ఆ రోజు ఎలాగైనా సినిమా చూడాలని నిశ్చయించుకున్నాడు.

* * *

ఆ రోజు కిక దుకాణం సర్దడాని కొట్లో కుర్రాళ్లని అదిలిస్తున్నాడు సేఠ్ నారాయణ్.

నెల కోసారి వెచ్చాలకీ, అస్తమానం తెల్లకాగితాలకీ, అప్పుడప్పుడు శ్యాహీకి వచ్చే కనకరాజుకి, ఓ అయిదు నిమిషాలు హితబోధ చెయ్యడం సేఠ్ నారాయణ్‌కు హాబీ.

ఎవ రేది చెప్పినా ఓపిగ్గా వినే కనకరాజు సేఠ్ నారాయణ్‌ని కూడా వింటాడు.

అందులో కథ కేదైనా ఎలిమెంట్ దొరుకుతుందని కాదు. తన కక్కడే ఖాతా ఉంది.

రోజూ చెప్పేదే మళ్లీ చెపుతున్నాడు.

ఎన్జీవోల (క్రైకు ఎంతవరకు సమంజసమో, ఉన్నంతలో (బతకడం నేరకాక, మతులు పోయి, గొంతులు ఎందుకు చించుకుంటారో?

అస్తమానం సినిమాల కోసం హోళ్ల చుట్టూ, అవి మూయగానే పేకాటలూ.

ఈ కాలప్పు ఇల్లాళ్లకూడా ఇలానే తగలడ్డారు.

మగవాడికి తెలియకపోతే వాళ్ల చెప్పాలి. వినకపోతే తిండి పెట్టడం మానెయ్యాలి.

**వ్యామోహం మనిషిని పిచ్చి ఎక్కిస్తుంది. పెళ్లికి విచ్చం పెట్టని అబ్బాయి కూడా వ్యామోహానికి లక లమ లాడూరంటాడు. అవసరానికి అయిదు రూపాయలు అప్పు అడిగితే కళ్లు ఎర్ర చేసినవాడు వ్యామోహాల తరంగాలలో మునిగి ఉక్కిరిబిక్కిరి అయిపోతుంటే వంద రూపాయల కాగితం దానం చెయ్యడానికి వెనుదీయడు. దీనిని దానమనే కంటే వ్యామోహపు దాహం అనడమే మంచిది.**

అవును, నిజమే. సరే, అంతే— అయిబద్ధంగా ఊకొడుతున్నాడు కనకరాజు.

సిగరెట్టు చివరంటా వచ్చింది.

సినిమా గురుతు మళ్లీ కదిపింది.

సేఠ్‌వంక చూశాడు కనకరాజు.

దబ్బపండు లాంటి శరీరం.

ఆ ముఖంలో ఆకర్షణ ఉంది. అది అందర్నీ అప్పులు అడిగిస్తుంది.

కళ్లలో కాఠిన్యమూ ఉంది. అది అలా సైగలతో సహా నమూలు చేస్తుంది.

అతగాడు ధనవంతుడు.

ధనమే మూలంగా కలిగిన ఈ జగం లోని ఓ ధనవంతుడు నిలవ చేసుకున్న గర్వం తొంగి చూస్తుంటుంది.

సత్యన్నారాయణ సిగరెట్ బంకుతో మొదలెట్టి, ఎలా సంపాదించాడో కాని, కాల(క్రమేణా అతని వ్యాపారం ఆ పేర్లోని 'సత్యాన్ని' కాస్త ప్రాస(భంశం చేసి, సేఠ్ నారాయణ్‌ని చేసింది.

సేఠ్ ఆ రోజు గల్లాలోని సైకం లెక్కపెడుతున్నాడు. కనకరాజు తనకేసి చూడడం గమనించి, 'ఏం?' అన్నట్లు చూశాడు.

అంతవరకూ సేఠ్‌ని 'రొఖ్ఖం' అప్పు అడగలేదు.

ఇస్తాడేమోనన్న ధైర్యం, ఇవ్వకపోతే వచ్చే అవమానాన్ని ఊహించలేని అధైర్యం.

అవకాశం ఇదేనని అడిగాడు.

''ఓ అయిదు రూపాయలు కావాలి.''

''ఎందుకు?''

''మూడ్‌బాగాలేదు. సినిమా కెళ్లాలి.''

''ఇదిగో, కనకరాజూ, నేను రాజా సాహెబ్‌ను కాదు, అన్నీ అరువివ్వడానికి. సరే! అప్పు చేసి సినిమా కెళతావు — ఎలా తీరుస్తావు? జీతం వచ్చాక కదా? నే ననేది — అన లా జీతం వచ్చినప్పుడే అయిదారు చూడరాదటయ్యా?''

జీతం వచ్చిన రో జుండే టెన్షన్ సేఠ్‌కు తెలియదు. కనకరాజు ఇబ్బంది పడ్డాడు.

నేరాన్ని ఓ ఎత్తు; అప్పు అడిగి, నిష్కరంతో నిరాకరించ బడటం మహా నేరం. కాదు, నరకం.

కట్టలుగా కట్టి కాష్‌బాగ్‌లో వేస్తున్న నోట్లని చూశాడు కనకరాజు.

''అక్కో, లాభం లేదు. ఈ సైకం ఉదయాన్నే బాంక్‌లో కట్టాలి.'' సంజాయిషీ చెపుతున్నాడు సేఠ్ నారాయణ్.

కనకరాజు అక్కణ్ణించి కదిలాడు. ఆ తరవాత అనేదేమిటో సరిగా వినిపించడం లేదు.

''అసలే ఖాతాలు నడిపి, అవసరమైతే దళ్లా అరువు ఇస్తుంటే పీళ్ల అలని కారు. రొఖ్ఖం కావాలట. అదే రోగమో రొప్పో అయితే ఫరవాలేదు. సినిమా చూడ్డానికి. సిగ్గు లేకపోతే సరి.''

ఇదంతా కరెంటు పోవడం మూలాన్నే కదా!

ఈ రూము మార్చెయ్యాలి. ఈ సేఠ్ అప్పు తీర్చాలి.

ఇతగాడి 'ధనమూల మిదం స్లోగన్ను' వినడం మానెయ్యాలి. ఈ సంగతులన్నీ తన కిదివరకే తెలుసు.

ముడిచిన గొడుగును తెరవకుండానే వెళుతున్న కనకరాజును చూసి నారాయణ్ విస్తుపోయాడు.

వాన కురుస్తూనే ఉంది.

కనకరాజు నడుస్తున్నాడు, తడుస్తూ.

* * *

ఓ అర్నెల్ల తరవాత — ఒక రోజు.

ఆ రోజు సేఠ్ నారాయణ్ ఆనం దానికి పట్టపగ్గాలు లేవు. తన కున్న ఒక్క కూతురు కళ్యాణికి పెళ్లి చేస్తున్నందుకు కాదు.

ఫారిన్ రిటర్న్డ్ డాక్టరు తన కూతురి మొగుడిగా బేరం కుదిరినందుకు కాదు.

తన కొక కోర్కె ఉండేది. ఆ కోర్కె తీరాలంటే తనకు తగినంత ధనం కావాలి. ఆ తరవాత ఒక కోర్కేమిటి— 'ధనమూల మిదం జగత్'.

సేఠ్ నారాయణ్‌కు జగమంతా ఆశ్చర్లేదు.

తన గృహప్రాంగణంలోని కళ్యాణ మండపం.

(తరువాయి 38 వ పేజీలో)



ఒడలెల్ల ముళ్ళు    ఫోటో—సి. ఎస్. రావ్ (భోపాల్)

## ధనమూల మిదం...
( 16 వ పేజీ తరువాయి)

అతిథుల మనోరంజనానికి అపూర్వమైన కళాఖండం తెర తొలగుతూంది.

ఉత్సాహంలో మెరుస్తున్న తన కోర్కెలకు స్పాట్‌లైట్ కూడా తోడ్పడ్డ సమయంలో సత్యనారాయణ్ సేఠ్ ఆనందానికి అవధి లేదు.

• • •

కనకరాజు కళ్ళప్పగించి చూస్తున్నాడు.

కథాకథనం 'మోహినీ భస్మాసుర'.

మహా కవులు సృష్టించిన పాత్రలను సజీవంగా చిత్రిస్తూ, మనుషుల్ని చిత్తరువులుగా మారుస్తూంది, మోహిని రూపం.

ఏమి నాట్యం! ఆహా, అపూర్వం!

కనకరాజుకు మాటలు తోచడం లేదు.

పక్కవాళ్ళ కేసి చూస్తే వాళ్ళు కదలడం లేదు. స్థాణువులు. ప్రసిద్ధ నాట్యాచార్యుల శిక్షణ పొంది తన ప్రదర్శన లతో ఖ్యాతి గడిస్తున్న రోజా సేఠ్ నారాయణ్ కూతురి పెళ్ళి సందర్భంగా అతిథు లందర్నీ మంత్ర ముగ్ధుల్ని చేస్తూంది. అర్నెల్లాయిగు కితంలోను, తనకు తెలిసిన వాళ్ళద్వారా దీని మహాత్మ్యం తెలుసుకొని, విస్తుపోయి ఇంటికి వెళ్ళాక, వెంటనే ఏ తెలుగు ఎన్సైక్లో పీడియాయో తిరగవేసి, కనీసం మిగతా వాటి పేర్లైనా తెలుసుకోకపోతే మానవత కాదనుకున్నాడు కనకరాజు. యాదృచ్ఛికంగా ఒక ఆలోచన వచ్చింది. ఆ రోజా తనకో అయిదు రూపాయలు ఇచ్చి సినిమా చూపించలేదా సేఠ్ నారాయణ్ కొన్ని వేలు ఖర్చు పెట్టి, ఇంతమందికీ ఈ అపూర్వమైన నృత్యప్రదర్శనం ఏర్పాటుచేయడమా?

కథకు మంచి ప్లాటు.

కరెంటు పోయినప్పుడు తిరిగ్గా ఆలోచించాలి.

అంతెందుకు?

సేఠ్ నారాయణ్ చేసింది అతని కూతురి పెళ్ళి.

కనకరాజు సేఠ్‌కు ఖాతాదారుడే— అందుకేమో అని సరిపుచ్చుకున్నాడు.

• • •

అతిథు లందరూ వెళ్ళిపోతున్నారు.

మోహిని రూపం మనస్సులో చెర క్కుండా తీసుకుపోతున్నారు.

అందర్నీ సమ్మోహనం చేసిన రోజా, ఆ రోజు సేఠ్ నారాయణ్ ఇంట్లో అతిథి.

ఆ కళాకారిణికి అభినందనలు చెప్పాలని జనాన్ని తోసుకుంటూ కనకరాజు తెర వెనక్కి వెళ్ళాడు.

• • •

సేఠ్ నారాయణ్ కోరిక తీరింది.

'రోజా' నృత్యం తన ఇంట్లో జరిపించాడు. మోహినిగా రోజా తనలోని కోర్కె తీర్చి, వింత కోర్కెలను పురి కొల్పింది.

సిల్కు లాల్చీని సర్దుకున్నాడు.

కొత్త కండువాకు 'మరికొలుందు' పట్టించాడు. అద్దంలో మరో మాటు చూసుకున్నాడు.

'ఈ రోజు రోజా నా ఇంట్లో అతిథి' అని మరోక్కసారి అనుకున్నాడు.

తనలో తాను నవ్వుకుంటూ ఆ నాట్య బృందానికి స్వయంగా భోజన సదుపాయాలు కలగజేయాలని వడివడిగా అక్కణ్ణించి కదిలాడు.

• • •

అందరూ వెళ్ళిపోయే దాకా ఆగి, దగ్గరగా వెళ్ళాడు కనకరాజు.

కేశాభరణాల్ని తీసేస్తున్నాడు మేకప్ వాడు.

గాజుల్ని లాగుతూంది విసుగ్గా రోజా.

“హార్టీ కంగ్రాట్యులేషన్స్!” చెప్పాడు కనకరాజు.

“థాంక్స్” అని ఫార్మల్‌గా అనేసి, అతన్ని ఆపాదమస్తకం చూసింది. క్షణంలో గుర్తుకు రాగా అడిగింది:

“మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుంది.”

“నా పేరు కనకరాజు.” నవ్వాడు కనకరాజు.

“మీ రెప్పుడూ చూసి ఉండరు.”

“అంటే కథలు వ్రాసే రాజుగారేనా మీరు?”

మొహమాటంగా అన్నాడు కనకరాజు

“కథకుడిగా అంత ప్రఖ్యాతి నాకు లేదు.”

“ 'అరవింద' అనే కథ మీరు వ్రాసిందేనా?”

“అవును.”

అందరూ అదే అడుగుతారు. తన కథలోని అరవింద మనస్తత్వం అందర్నీ కదిలిస్తుంది. వాళ్ళ హృదయాల్ని తేలిక చేస్తుంది.



రాజసం ఫోటో—బి. ప్రసాదరెడ్డి (గోల్కొండ)

“అయ్యో, చంపేశారు!” రోజా నిలబడింది.

తను ఏదో అడగబోతున్న ట్రూప్‌లోని కుర్రాణ్ణి మందలించింది.

“ 'కావేరి' అనే అమ్మాయి మీకు తెలుసా?”

కనకరాజుకు కావేరి తెలుసు. అతను కొత్తగా కథలు వ్రాస్తున్నప్పుడు 'అరవింద'ను గూర్చి అతను అందరికీ ఉత్సాహంతో చెప్పినప్పుడు ఓ అభిమాని వ్రాసిన పెద్ద ఉత్తరం...ఆ అభిమానికి తన హృదయంలో ప్రత్యేకమైన స్థానం ఉంది. కానీ సుదీర్ఘంగా ఎప్పుడూ రిప్లై వ్రాయలేదు, ఎబ్బెట్టుగా ఉంటుందని— చెప్పాడు కనకరాజు.

“కావేరి అనేవారు అమ్మాయో, కలంపేరు కలిగిన అబ్బాయో కానీ, నాకు ఆ పేరుగల అభిమాని ఒక రున్నారు.”

రోజా గలగల నవ్వింది.

అందరూ విస్తుపోయి చూస్తున్నారు.

గాలి కోసం గ్రీన్ రూమ్‌లోంచి బయటికి నడిచింది రోజా.

ఇంకా నవ్వుతూనే ఉంది.

కనకరాజుకు అర్థం కావడం లేదు.

“ఏమిటండీ నవ్వుతున్నారు?”

నవ్వుతూ మధ్యలో అంది రోజా: “ఇంకా ఏమిటంటారేమిటండీ? నేనే కావేరిని.”

కనకరాజు విస్తుపోయాడు — ఒక ప్రఖ్యాత సినీనర్తకి రోజా అసలు పేరు కావేరి అనీ, కావేరి తన అభిమాని అనీ.

“రాజుగారూ, మీ రేమనుకోకపోతే ఒక విషయం ముఖతా చెప్పాలనుకుంటు న్నాను. మీరు ముక్తసరిగా ఉత్తరాలు రాస్తారు. మీ అభిమానులుగా మేము ఎంత పెద్ద ఉత్తరాలు — కథల్లాంటి — ఆశిస్తామో అంత నిరుత్సాహ పరుస్తారు.”

“కావేరిగారూ, ఐయామ్ వెరీ సారీ!”

“నన్ను 'కావేరి' అంటేనే మీ కథల్ని అభిమానిస్తాను.”

నీ కథ బాగుందంటే కథకుడు ఏదైనా చేస్తాడు.

కనకరాజు అలాంటి ప్రయత్నం చేశాడు, అప్రయత్నంగా.

“మీ కథలు చదువుతున్నప్పట్నించీ మీకు సన్నిహితం కావాలని కోరుకున్నాను. కాని, మీ ఉత్తరాలు — చెప్పాగా — ముక్తసరిగా ఉన్నాయని? పోటీకథ సందర్భంగా మీ ఫోటో చూశాను. అప్పట్నించీ మీ కోసం గాలిస్తున్నాను. ఈ రోజు సుదినం.”

“మీరు తారలు. మీ పొగడ్తలతో నన్ను అంత దూరం తీసుకుపోతున్నారు.”

“సినిమా — స్టీరియో 'జీవితంతో ఆ సిక్‌నెస్ హిస్టీరియాగా మారుస్తుంది కొన్నాళ్లకు. కాని, మీకథల్లోని మనస్తత్వాలతో నేస్తం చేస్తే కాస్సేపు హాయిగా కాలం గడుస్తుంది. నన్నే మాట్లాడనిస్తున్నారు. మీరు కథల్లాంటి కబుర్లు చెప్పరూ?” గోముగా అడిగింది కావేరి.

“చనువు తీసుకుంటున్నందుకు క్షమించండి. కనీసం మీ కలం స్నేహితనైనా నాకు కావాలి. అలా భోజనం చేసి తాపీగా మాట్లాడుకుందాం, సరేనా?” కనకరాజుకు అది కలో, నిజమో అర్థం కావడం లేదు.

• • •

సేఠ్ నారాయణ్ దూసుకుంటూ వచ్చాడు.

అక్కడున్న దృశ్యం చూసి నిరుత్తరుడై పోయాడు.

రాజూ, రోజా—ఎన్నాళ్ళకో కలుసుకొన్న చిన్నప్పటి స్నేహితుల్లా మాట్లాడుకుంటున్నారు.

వాళ్ల మనసుల్లో ఉన్న అన్యోన్యం అందర్ని కవ్విస్తుంటే అనుకున్నాడు— ఇది కలా అని, ఆ మాట్లాడేది కనకరాజేనా అని.

• • •

రాజు కబుర్లు వినంచి వినడం కోసం తపిస్తున్న రోజా ఆ రోజు రాత్రి అక్కడ అతనితో గడపడానికి సరదా పడ్డప్పుడు, రాజు చేతిలో చిల్లిగవ్వకూడా లేనప్పుడు, అందర్నీ పరికించి, సేఠ్ సత్యన్నారాయణ్ వద్దకు వచ్చి, అర్జెంటుగా ఓ అయిదు రూపాయ లివ్వమన్నప్పుడు, అప్రయత్నంగా అతని జేబులోనికి వెళ్లిన వెయ్యి కొత్త కాగితాన్ని కనకరాజుకు అందిస్తున్నప్పుడు, తనలో రేకెత్తిన వింత కోర్కెలకు రాజు కళ్ళలోని చైతన్యం కళ్లాలు వేస్తున్నప్పుడు 'ధనమూలమిదం—' అంతవరకే అనుకోగలిగాడు సత్యనారాయణ సేఠ్.

ఇక అదికూడా అనుకోకూడదనీ అనుకున్నాడు.

• • •

కబుర్లు చెపుతూ కావేరితో రూముకు వస్తున్న కనకరాజు టాక్సీ ఆగగానే, పాకెట్లో ఉన్న కాగితాన్ని తీసి అందించాడు మీటరు చూడకుండానే.

డ్రైవరు తన కది వాపసు చేస్తుంటే విస్తుపోయాడు. అయిదు రూపాయల కాగితం మారదేమో అనుకున్నాడు.

“సౌ రూపయేకా ఛేంజ్ కహాఁ హై, సాబ్!” అన్న డ్రైవరు మాటల్ని విని నమ్మలేకపోయాడు.

కావేరి పర్సు తీసి టాక్సీవాణ్ణి పంపించేసింది.

కనకరాజు సేఠ్ మనస్తత్వాన్ని గురించి వ్రాసే కథ ఎలా మొదలు పెట్టాలా అని ఆలోచిస్తున్నాడు.

“అయ్యయ్యో! వాన వచ్చేస్తోంది. లోపలికి పదండి” అని కావేరి అతన్ని తొందర చేసింది.

వాన మొదలైంది.

కరెంటు పోయిందేమో నన్న భయంతో స్విచ్చి వేశాడు కనకరాజు.

కరెంటు పోలేదు సరికదా— పక్క వాటాల్లోని ఓల్టేజిని మరీ పుంజుకొని లైట్లను నవ్విస్తోంది. కావేరి కనకరాజుల నవ్వులతో శ్రుతి కలుపుతూంది. ★

# మార్గదర్శులు




## వాయవ్య మార్గంలో...

మొదటిసారిగా వాయవ్య మార్గంలో వెళ్లినవారు నార్వీజియన్ అమండ్‌సెన్. కెనడాకు ఉత్తరంగా సముద్రమార్గం కోసం 400 ఏళ్లుగా ఎందరో ప్రయత్నించి వాతావరణ తీవ్రత, మంచులవల్ల విఫలులవుతూ వచ్చారు.

1903 జూన్‌లో అమండ్‌సెన్ 47 టన్నుల పొడుగాటి పడవలో బయలుదేరాడు. అప్పులవాళ్లను తప్పించుకోవాలని ఆరుగురు నావికులతో రహస్యంగా పయనించాడు.

ఇంకా మంచు పడనప్పుడు ఆగస్టు, సెప్టెంబరులలో ఉత్తర కెనడాలోని దీవులను దాటాడు. కింగ్ విలియమ్స్ దీవిలో మజిలీ చేశాడు. రెండు శీతాకాలాలు, ఒక వేసవికాలం అక్కడే శాస్త్రీయ పరిశోధనలతో గడిపారు.

1905 ఆగస్టు 13 న తిరిగి బయలుదేరిన ఆ పడవ దారిలో తుఫానుతో ఆగిపోయింది. ఆఖరుకు 1906 సెప్టెంబరులో పసిఫిక్ సముద్రంలో ప్రవేశించింది.